విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దు

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 3 : అధికారులు, సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదని సిద్దిపేట పోలీస్ కమీషనర్ అనురాధ అన్నారు. శనివారం సిద్దిపేట ట్రీటౌన్ పోలీస్ స్టేషన్‌ను సీపీ అనురాధ సందర్శించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ రికార్డులు, సీడీ ఫైల్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి కేసు పారదర్శకంగా ఉండటంతో పాటు క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. ప్రజలెవరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. సిద్దిపేట ఏసీపీ మధు, త్రీటౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్సైలు కొమురయ్య, చంద్రయ్య, ఐటీ సెల్ ఎస్సై నరేందర్, ఏఎస్సైలు శ్రీనివాస్, ముజీబ్, సిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెటిక్ క్రీడల్లో రాణించాలి

ఎంపిక పోటీల్లో భాగంగా పరుగెత్తుతున్న క్రీడాకారులు

సిద్దిపేట,ఆగస్టు 3 : అథ్లెటిక్ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా ఆథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని డిగ్రీ కాలేజీ మైదానంలో జిల్లా అథ్లెటిక్ ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్‌లో రాణించి తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కారయదర్శి వెంకట స్వామి, పెటా టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్, రెజ్లింగ్ కార్యదర్శి ఉప్పలయ్య, టెన్నికాయిట్ కార్యదర్శి రాజ్‌కుమార్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కనకయ్య, శిక్షకులు ప్రభాకర్, కృష్ణ కుమార్, నిషాంక్ గౌడ్, సాయికిరణ్, విల్సన్ పాల్గొన్నారు.

గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా పెంచాలి

కొమురవెల్లి, ఆగస్టు 3 : గీత కార్మికుల సంక్షేమం కోసం సర్కారు అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షల నుంచి 10 లక్షల పెంచాలని కల్లు గీత కార్మిక సంఘం మండలాధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి గన్నెబోయిన నర్సింహులు గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం(టీజీకేఎస్) మండల కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు ఏంవీ. రమణ నియమించారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడిగా దొడ్ల విష్ణుమూర్తి, తురాయి నవీన్, బూరుగు శ్రీనివాస్, మండలాధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షుడిగా శివలింగ రమేశ్, తాళ్లపల్లి వెంకట్, ప్రధాన కార్యదర్శిగా గన్నెబోయిన నర్సింహులు, కోశాధికారిగా జనగామ శ్రీకాంత్‌గౌడ్, సలహాదారులుగా శిక నర్సింహులు, కార్యదర్శులుగా ఎంబీ స్వామిగౌడ్, బుడిగె రమేశ్, సోషల్ మీడియా కన్వీనర్లు బూరుగు భరత్, బత్తిని నర్సింహులు, ప్రశాంత్, సహాయ కార్యదర్శులు తాళ్లపల్లి కనకయ్య, పెద్ద అంజయ్య, మండల యూత్ అధ్యక్షుడిగా కొయ్యడ నరేశ్ ఎన్నికయ్యారు. 20 మంది కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

మొక్కల పెంపకంపై శ్రద్ధ వహించాలి

చేర్యాలలో మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

చేర్యాల, ఆగస్టు 3 : మొక్కల పెంపకంపై ఆయా వార్డుల ప్రజలు శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపా రాణి శ్రీధర్‌రెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 5,6 వార్డుల్లో శనివారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, యాట కనకవ్వ యాదగిరి, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది కృష్ణ, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

దానం నాగేందర్ క్షమాపణ చెప్పాలి

మాట్లాడుతున్న అంబటి బాల చందర్‌గౌడ్

కొండపాక, ఆగస్టు 3 : ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాల చందర్‌గౌడ్ అన్నారు. శనివారం కొండపాకలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన మాటలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరవ స్థానంలో ఉండి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరాల్సిన ఎమ్మెల్యే ఇష్టారీతిగా మాట్లాడడం సరికాదని, వెంటనే మాటలను వెనక్కి తీసుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆయనను తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. నాయకులు దొమ్మాట మహిపాల్‌రెడ్డి, పాకం నర్సింహులు, బుద్ధి రాములు, బర్రె శబ్రును, బైరోజు నర్సింహాచారి, ముద్దపురం భిక్షపతి, కొడకండ్ల భిక్షపతి కుమారు, హరీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కొమురవెల్లి, ఆగస్టు 3 : మండలంలోని మర్రిముచ్చాల గ్రామానికి చెందిన పుల్లం వెంకటనర్సయ్య (68) శుక్రవారం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బస్టాప్ వద్దగల హోటల్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో జనగామ, సిద్దిపేట రహదారి దాటుతున్న క్రమంలో సిద్దిపేట వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి వెంకట నర్సయ్య ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటనర్సయ్య తీవ్రంగా గాయపడడంతో హుటాహుటిన సిద్దిపేటకు తరలించగా, అక్కడ వైద్యుల సూచనల మేరకు గాంధీ దవాఖానకు తీసుకువెళ్లారు. పరిస్థితి విషమించి శనివారం వేకువ జామున మృతి చెందాడు. మృతుడి కుమారుడు పుల్లం విష్ణుమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

దుబ్బాకలో కోర్టు భవన నిర్మాణ స్థలం పరిశీలన

దుబ్బాకలో స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి, జడ్జి తరణి

దుబ్బాక, ఆగస్టు 3 : దుబ్బాక పట్టణంలో కోర్టు భవనం, జడ్జీ క్వార్టర్స్ నిర్మాణ స్థలాన్ని జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి పరిశీలించారు. శనివారం దుబ్బాక కోర్టు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తరణితో కలిసి సిద్దిపేట జిల్లా జడ్జి సాయి రమాదేవి కోర్టు భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కోర్టు భవనం, జడ్జీ క్వార్టర్స్ భవన నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆర్ అండ్‌బీ శాఖ అధికారులతో తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈ వెంకటేశ్, కోర్టు సూపరిండెంటెండ్ సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపురావు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు

‘స్వచ్ఛదనం-పచ్చదనం’ విజయవంతం చేయాలి

గజ్వేల్, ఆగస్టు 3 : గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 9తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఐదు రోజుల పాటు ర్యాలీలు తీయడం వాటర్ ట్యాంకుల శుభ్రం చేయడం, గుంతలు పూడ్చడం, వీధి కుక్కల నియంత్రణ, దోమల వృద్ధి నియంత్రించుట, వనమహోత్సవంలో అందరూ పాల్గొనాలని సూచించారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 3: స్వచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న అన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు నళినిదేవి, రమాదేవి, స్వర్ణలత, పద్మ, సరోజన, హరీశ్, కో-అప్షన్ సభ్యులు అయూబ్, శ్రీలతతో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్గల్‌లో..

వర్గల్,ఆగస్టు 3 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వర్గల్‌మండల ప్రత్యేక అధికారిణి కవిత తెలిపారు. శనివారం వర్గల్ మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో విజయలక్ష్మీ అధ్యక్షతన వివిధశాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీవో ఖలీల్, సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక,ఆగస్టు 3 : దుబ్బాక పట్టణాన్ని స్వచ్ఛత-పచ్చదనంలో ముందంజలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి కోరారు. దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై మెప్మా, అంగన్‌వాడీ, ఆశ, మున్సిపాలిటీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ రమేశ్ కుమార్, మెప్మా సీవో రేణుక ఉన్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 3 : ‘స్వచ్ఛదనం-పచ్చదనం’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి రాధిక అన్నారు. శనివారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ‘స్వచ్ఛదనం-పచ్చదనం’పై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రామ్మోహన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట, ఆగస్టు 3 : పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు అన్నారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కనుకరాజులతో కలిసి మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏఈలు యాదగిరి, అన్వేష్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వనిత, మాధవి పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, ఆగస్టు 3 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి వరదరెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, ఏఈవో పీఆర్డీ మంజుల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బెజ్జంకి సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వరదరెడ్డి

గజ్వేల్ : సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ నర్సయ్య

హుస్నాబాద్‌టౌన్: మునిసిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రజితవెంకన్న

దుబ్బాకలో అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన గన్నే వనితాభూంరెడ్డి

వర్గల్ : సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారిణి కవిత

నిరాశ పర్చిన జాబ్ క్యాలెండర్

కేంద్ర గ్రంథాలయం వద్ద నిరసన

సిద్దిపేటలోని కేంద్ర గ్రంథాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగార్థులు, బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 3 : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో స్పష్టత లేకపోవడం తమను తీవ్రంగా నిరాశ పర్చిందని ఉద్యోగార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి వారు తమ నిరసన వ్యక్తం చేశారు. డిపార్ట్‌మెంట్‌ల వారీగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పూర్తిగా జాబ్‌లెస్ క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని చెప్పుకోవడం తప్ప దేనికీ పనికి రాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే డిపార్ట్‌మెంట్లవారీగా ఖాళీలు చూపించి పోటీ పరీక్షలు నిర్వహించి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వీ నాయకులు మహేశ్, యాదగిరి, సాయి చరణ్‌గౌడ్, రమేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నిరుద్యోగులను నట్టేట ముంచేందుకే..

గజ్వేల్, ఆగస్టు 3 : నిరుద్యోగులను అనేక విధాలుగా భ్రమల్లో ముంచి వారిని వాడుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వాళ్లను నట్టేట ముంచిందని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఏర్పాటై ఎనిమిది నెలలు గడుస్తున్నా కొత్త ఉద్యోగాలను కల్పించలేదన్నారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు మంజూరీ పత్రాలు ఇవ్వడం తప్ప కొత్త ఉద్యోగాలను కల్పించలేక పోయిందన్నారు. ప్రచార ఆర్భాటాలు తప్ప పనితనంలో కాంగ్రెస్ ఫెయిలయ్యిందన్నారు. నిరుద్యోగులపై లాఠీచార్జీలు చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

హుస్నాబాద్, ఆగస్టు 3 : హుస్నాబాద్ పట్టణానికి చెందిన తిప్పట్ల మొండయ్య అనే రైతు పొలం వద్దకు వెళ్లి అక్కడే గుండెపోటుతో మృతిచెందాడని, ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మొండయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయ పనులు చేస్తుండగానే మొండయ్య మృతి చెందాడని, మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఎనిమల్ బర్త్‌కంట్రోల్ సెంటర్ సందర్శన

ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ

సిద్దిపేట, ఆగస్టు 3 : వీధికుక్కల పట్ల పట్టణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ అన్నారు. శనివారం పట్టణంలోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుక్కల నియంత్రణ కోసం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకరానున్నట్లు తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కుక్కల ఉన్న చోట చిన్న పిల్లలు, వయో వృద్ధులను ఒంటరిగా బయటికి వెళ్ల వద్దన్నారు.

‘చలో ఢిల్లీ’ని విజయవంతం చేయాలి

కోహెడ, ఆగస్టు 3 : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పిడిశెట్టి రాజు అన్నారు. శనివారంలో ఆయన కోహెడలో విలేకరులతో మాట్లాడారు. బీసీలకు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు.

ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఎన్నిక

మద్దూరు (ధూళిమిట్ట), ఆగస్టు 3 : ధూళిమిట్ట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ధూళిమిట్ట మండల ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం(ఎఫ్‌పిఎస్టీ)ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి (ధూళిమిట్ట హైస్కూల్), ప్రధాన కార్యదర్శిగా కొలుపుల రాములు (బైరాన్‌పల్లి హైస్కూల్) కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీ

గజ్వేల్, ఆగస్టు 3 : పట్టణంలోని లాడ్జీలను సీఐ సైదా ఆధ్వర్యంలో శనివారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. లాడ్జీల్లోని బుక్కులను పరిశీలించి ఎవరెవరూ ఎప్పుడు ఎక్కడి నుంచి వచ్చారో వివరాలు రికార్డులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. పేకాట, జూదం చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు జరుగకుండా చూడాలన్నారు. ఎస్సై యాదగిరిరెడ్డి ఉన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట టౌన్, ఆగస్టు 3 : లాడ్జీలలో చట్ట వ్యతిరేక కర్యకలాపాలు నిర్వహిస్తే కఠన చర్యలు తీసుకుంటామని సీఐలు లక్ష్మీబాబు,ఉపేందర్ హెచ్చరించారు. సిద్దిపేట వన్‌టౌన్,టూటౌన్ పరిధిలోని లాడ్జీలను పోలీసులు ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

గజ్వేల్ : లాడ్జీని తనిఖీ చేస్తున్న పోలీసులు

ఈత వనాలతో గీత వృత్తిదారులు అభివృద్ధి

తొగుట ఆగస్టు 3 : ఈత వనాల పెంపుతోనే గీత కార్మికులు అభివృద్ధి చెందుతారని మిరుదొడ్డి ఎక్సైజ్ ఎస్సై సరిత అన్నారు. శనివారం తొగుట మండలం పరిధిలోని ఎల్ బంజేరుపల్లిలో ఆమె ఈత మొక్కలను నాటారు. టీసీఎస్ ప్రెసిడెంట్ అల్వాల కృష్ణగౌడ్, కానిస్టేబుల్ రామరాజు,షాబుద్దీన్,రాజు, విజయ్ ఉన్నారు.

బంజేరుపల్లిలో ఈత మొక్కతో ఎస్సై సరిత

హరీశ్ రావుకు పత్రికను అందజేస్తున్న నరేశ్

ఆహ్వానం..

మర్కూక్, ఆగస్టు 3 : కుమారుడు వివాహానికి ఆహ్వానిస్తూ మర్కూక్ మండలం బీఆర్ఎస్ సీనియర్‌నేత, తెలంగాణ ఉద్యమకారుడు లక్కాకుల నరేశ్‌పటేల్ శనివారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావును కలిసి పెండ్లి పత్రికను అందజేశారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

మద్దూరు (ధూళిమిట్ట), ఆగస్టు 3 : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని చేర్యాల సీఐ ఎల్.శ్రీను అన్నారు. శనివారం మద్దూరు మండలంలోని లద్నూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ పాల్గొన్నారు. గ్రామాల్లోని ఆలయాల వద్ద విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఒక్క సీసీ కెమెరా పందమంది పోలీసులకు సమానమన్నారు. ఏఎస్సై జగదీశ్వర్, కానిస్టేబుళ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాళ్లకుంట కాలనీలో కార్డెన్ సెర్చ్

సిద్దిపేట టౌన్,ఆగస్టు 3 : ప్రజల రక్షణకు పోలీసుల నిరంతరం శ్రమిస్తారని సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళ్లకుంట కాలనీలో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరియైన పత్రాలు లేని 25 బైక్‌లు, రెండు ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. సీఐలు లక్ష్మీబాబు, ఉపేందర్, విద్యాసాగర్, శ్రీనివాస్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

కొమురవెల్లి, ఆగస్టు 3 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ఎస్సీ 57 ఉపకులాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి రత్నం అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా దండోరా ఉద్యమం కొనసాగిందని, దానికి ఫలితంగా నేడు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో మాదిగ ఉపకులాలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పును అనుసరిస్తూ వెంటను వర్గీకరణ ప్రక్రియ ప్రారంభించాలన్నారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు అంబార్‌పేట వాసి ఎంపిక

కటిక నరేశ్ (ఫైల్)

వర్గల్,ఆగస్టు 3 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కన్‌స్ట్రక్షన్ విభాగంలో వర్గల్ మండలం అంబార్‌పేటకు చెందిన కటిక నరేశ్ (461)వ ర్యాంక్ సాధించారు. బీసీ డీ గ్రూపునకు చెందిన నరేశ్ మీనాజీపేటలో ప్రాథమిక విద్యాభ్యాసం, హైదరాబాద్‌లో ఇంటర్మీడియెట్, ఎంఎన్ఆర్ కళాశాల్లో ఇంజినీర్, ఉస్మానియాలో ఎంటెక్ కన్‌స్ట్రక్షన్,పీజీలను పూర్తిచేశారు. గ్రామానికి చెందిన కటిక రామచందర్, అమృతాబాయ్ దంపతులకు రాజేశ్, నరేశ్, వెంకటేశ్ ముగ్గురు కుమారులు. రాజేశ్ గతంలోనే ఇంజినీర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించగా, ఇప్పుడు నరేశ్ కూడా ఇంజినీర్‌కు ఎంపిక కావడంతోకుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

PUBLIC NOTICE

The Public in general are hereby informed that my client Sri Teeneti Sampath Surender Reddy, S/o. T.Ganga Reddy is intending to purchase Agricultural Land admeasuring 02 Acres in Sy.No. 149/A/2, situated at Madharam Village, Wargal Mandal, Siddipet District from Smt. Saleha Asmath, W/o. Syed Mushahed Ullah Hussaini and her Sons. All R/o. 18-08-250/30, Habeebnagar, Saidabad, Hyderabad and also paid substantial amount as advance and earnest money.

My client is now contemplating to complete the said Sale transaction. Anybody got any right or objection of whatsoever, may contact the under signed in writing within one week from the date of this publication, failing which my client shall treat that there are no objections and proceed with the Sale Transaction.

M/s M.Goverdhan Reddy,
R.Sai Raj Reddy,
S.Chandrakanth, Advocates
Plot No.6, Sri Malani Colony,
Tarbund, Secunderabad-9,
Mobile: 9866118803.

బ్యాంక్ ఆఫ్ బరోడా | **సిద్దిపేట శాఖ,** ఇం.నెం.8-1-44, కృష్ణారెడ్డి కాంప్లెక్స్, హైదరాబాద్‌రోడ్, సిద్దిపేట, మొబైల్ నెం.+917993316600 ఇమెయిల్: siddip@bankofbaroda.com | అనుబంధం–IV–A (రూల్ 6(2) & 8(6)కు నిబంధన చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన ఖాతా/లలో బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **బ్యాంక్ ఆఫ్ బరోడా,** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది ముఖ్యంగా రుణగ్రహీత(లు), తనఖాదారు (లు) & హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. రుణగ్రహీత/లు/తనఖాదారు/లు/హామీదారు/లు/సెక్యూర్డ్ అస్సెట్స్/బకాయిలు/రిజర్వు ధర/ఇ-వేలం తేదీ & సమయం, బయానా మరియు బిడ్ పెంపు